06ATP27_06ATP27.qxd 31-12-2024 PM 10:57 Page 1



# కాలభైరవస్వామి ఆలయంలో సోమవతి అమావాస్యా పూజలు

### 2రోజుల పాటు పూజలు, కూష్మాండ దీపోత్సవం

ధర్మవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న కాలభైరవస్వామి ఆలయంలో సోమావతి అమావాస్య పూజా కార్యక్రమాలు రెండు రోజుల పాటు వైభవంగా సాగాయి. కూష్మాండ దీపోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. అమావాస్య సందర్భంగా ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. సాయంత్రం ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి.. దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేపట్టారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన కంకణాలను పూజారి ధనుంజయ్ఆచారి భక్తులకు అందజేశారు. సోమవతి అమావాస్యా హిందూ ధర్మంలో ఒక ముఖ్యమైన రోజని పూజారి ధనుంజయ్ ఆచారి తెలిపారు. అమావాస్య రోజు స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి.. అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. అందుకే వీటి కోసం భక్తులు ఎత్తున తరలివచ్చారు.



# ఒకరు భూమిసాగు మరొకరి పట్టా సమస్యలు పరిష్కరించండి

### రెవెన్యూ సదస్సులో తహసిల్దార్‌కు విన్నపం

అమరాపురం డిసెంబర్ 31 ప్రభాతవార్త



వినతులు స్వీకరిస్తున్న తహసిల్దార్

మండలంలో హేమావతి గ్రామ పంచాయతీ పరిధి లోని రైతుల సమస్యలు పరిష్కారానికి మంగళవారం తహసిల్దార్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు జరిగింది. హేమావతి గ్రామపంచాయతీ యందు ఒకరు భూమిని సాగు చేస్తుంటే మరొకరి పేరుమీద పట్టా వన్‌బి అడంగల్ నమోదయినటువంటి సమస్యలు అనేకంగా ఉన్నాయని దీని పరిష్కారం చేయాలని స్థానిక తహసిల్దార్ కు రైతులు విన్నవించారు. ఏళ్లతరబడి ఇలాంటిసమస్యలను రైతులు ఎదుర్కొంటున్నట్లు దీనిపై జిల్లా ఉన్నతాధికారులు కూడా స్పందించాలని రైతుల పేర్కొన్నారు. అనేకసార్లు అర్జీలు సమర్పించామని న్యాయం దొరకలేదని వారు పేర్కొన్నారు. రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్దార్ మారుతీప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల సర్వేయర్ పుట్టరాజు, గ్రామ రెవెన్యూ అధికారి సత్యవ్రత,స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, సీనియర్ టిడిపి నాయకులు కుమారస్వామి,టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, ఎంపీటీసీ ఓంకార్ స్వామి ,తిప్పజ్జ, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, నింగె గౌడ్, తిప్పేస్వామి, సచివాలయ సర్వే గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటేషన్లు ,సెటిల్ కాని భూములు సమస్యలను పరిష్కారం చేయాలని రైతులు తహసీల్దారుకు వినతి అందజేశారు.

# డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

సోమందేపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న డిఎం అండ్‌హెచ్ఓ

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫై రోజా బేగం మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పరిశీలించడం జరిగింది. అనంతరం పలు



సిబ్బందితో డిఎంహెచ్ఓ

రికార్డులను పరిశీలించారు. కాన్పుల గది, రక్త పరీక్షల గది, మందుల స్టోర్ రూమ్, ఓపి గదిని పరిశీలించారు. డాక్టర్ ఓంకార్ ను ప్రశ్నిస్తూ ఆర్.బి ఎస్ కే కింద పాఠశాల విద్యార్థుల ప్రోగ్రెస్ ను, వారికి కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్ కు సంబంధించి సర్వేను, ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన కార్డుల పంపిణీ వివరాలను ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న సీజనల్ వ్యాధుల అన్ని రకాల సర్వేలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. తనిఖీలు జిల్లా సీనియర్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్, సూపర్వైజర్ రవీంద్ర, నర్స్ అశ్విని, ఎల్ టి అనిల్ తదితరులు ఉన్నారు.

# అటకెక్కిన పశువుల మొబైల్ ఆసుపత్రి సేవలు.

సత్య సాయి జిల్లా వైద్యము డిసెంబర్ 31 ప్రభాతవార్త:



కాలు విరిగిన ఆవు

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పశువుల మొబైల్ ఆసుపత్రి సేవలు ప్రస్తుతం అటకెక్కినట్లే కనిపిస్తోంది. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో లక్ష్మీనారాయణ, మాలతి అనే పాడి రైతులు తమ ఆవుకు కాలు విరగడంతో సంబంధిత సిబ్బందికి ఫోన్ చేయగా డ్రైవర్ అందుబాటులో లేదని మీ ఇంటి వద్దకు వచ్చి మొబైల్ సేవలు అందించలేమని పశువైద్య సిబ్బంది తెలియజేశారు. ఆవును ఆసుపత్రికి మోసుకొస్తే ఇక్కడైతే వైద్యం అందిస్తామని చెప్పడంతో రైతు కంగుతినిన్నాడు. నడవలేని ఆవును ఏ విధంగా ఆసుపత్రికి మోసుకెళ్లాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొబైల్ వాహనం అందుబాటులో లేదని చెప్పడంతో ఏం చేయాలో దిక్కు తోచడం లేదని ఉన్నతాధికారులు స్పందించి వాహనాన్ని పంపించి మా ఆవుకు చికిత్స చేయించాలని కోరుతున్నారు. పుట్టపర్తి మండలంలో ఎక్కడ కూడా పశువులకు మొబైల్ ఆసుపత్రి సేవలు అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపి పార్టీ ధర్మవరం పట్టణ,రూరల్ నూతన అధ్యక్షుల ఎన్నిక...!

ధర్మవరం డిసెంబర్ 31 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ధర్మవరం పట్టణ,ధర్మవరం రూరల్ మండల అధ్యక్షుల ఎన్నికకోసం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ధర్మవరం పట్టణ పోలింగ్ బూత్ అధ్యక్షులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి ధర్మవరం పట్టణఅధ్యక్షునిగా జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షుడిగా సాకే చంద్రశేఖర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బిజెపి పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ, రూరల్ అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీఅప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తామని తెలియచేసారు. తమ ఎన్నిక కోసం సహకరించిన మంత్రివర్యులు సత్యకుమార్ గారికి ,మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు గారికి, జిల్లా అధ్యక్షులు జి. యం. శేఖర్ గారికి అంబటి సతీష్ గారికి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో గుండా పుల్లయ్య,డోలా రాజారెడ్డి, శ్యామ రావు,గిర్రాజు నగేష్,భక్తవస్థలం, నాగభూషణ,పల్లా నవీన్ కుమార్,మహేష్ ప్రజాపతి,రాజ, కొండమీద రాయుడు, కాటమి రామాంజనేయులు, మంజుల, మహాలక్ష్మి, రాధమ్మ,మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ రేస్‌లపై ఉక్కుపాదం

పెనుకొండ డిసెంబర్ 31 ప్రభాతవార్త



బైక్ రేస్ దారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

బైక్ రేస్ దార్లపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు మంగళవారం జాతీయ రహదారిపై వెళ్తున్న బైక్ రేస్ దారులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వాహనాల రికార్డులు పరిశీలించి సక్రమంగా రికార్డులు లేని వాహనాలను సీట్ చేయడం జరిగింది

# రాజకీయాలతో ప్రమేయం లేకుండా మండల అభివృద్ధికి సహకరించండి

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భగ్గిరి త్రివేణి

రాజకీయాలతో ప్రమేయం లేకుండా మండలం అభివృద్ధికి అందరూ కలిసి రావాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి ఎవరు వచ్చినా ప్రజలకు మంచి చేయాలనే తపనే ఉంటుందని, అందులో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి మండలాన్ని అభివృద్ధి పరచడానికి ఒకరినొకరు సహకరించుకుంటూ ముందుకు తీసుకువెళ్లాలన్నారు. రాజకీయ పార్టీల నేతలు ఎవరైనా ఏదైనా సమస్య తీసుకువచ్చిన అందులో ఉన్న సమస్యను వారికి వివరించేలా చూడాలన్నారు. దంపెట్ల సర్పంచు చల్లా కరుణాకర నాయుడు మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశాలలో అడిగి ప్రశ్నలకే సమాధానం లేదని, సమాధానాలు రాని సమావేశాలు ఎందుకు రావాలని నిలదీశారు. గ్రామాలలో మహిళా సంఘాల సమావేశాలను పార్టీ నాయకుల ఇళ్లల్లో కాకుండా ఏదైనా ప్రభుత్వ భవనంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యానిమేటర్లు సంఘాల గురించి చూడాలని, వారి భర్తలు కాదన్నారు. వీటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సమస్యలపైన ప్రతి ఒక్కరూ మాట్లాడాలని ఉంటుందని ఆ శాఖకు సంబందించిన అధికారులు సమావేశాలకే రావడం లేదని, వారిపైన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్కు నివేదికను పంపాలని ఎంపీడీఓ నరసింహ నాయుడును కోరారు. వీరితోపాటు సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. రైతులతో పంటల బీమా అంశంపైన సుదీర్ఘంగా చర్చించారు. ఎంపీడీఓ నరసింహనాయుడు మాట్లాడుతూ వచ్చే సమావేశానికి ఆయా శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని ప్రజా ప్రతినిధులకు ఎంపిపి కి కార్యాలయంలో ముందుగానే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం(శ్రీనివాసరెడ్డి, వైస్ఎంపీపీ సాకేపార్వతి,ఏఓ శ్రీనివాసులు, ఈ ఓ ఆర్ డి క్రిష్టప్ప, ఏపీఎం సుదర్శన్ రాజు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి. ఏపీఓ అదెప్ప, హౌసింగ్ ఏఈ కాశీవిశ్వనాథ్ ఏఓ ఓబిరెడ్డి, ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ ఎంఈఓ చాముండేశ్వరి, సుధాకర్ నాయక్. ట్రాన్స్కోఏఈ శివయ్య, పశువైద్యాధికారి గుర్నాదరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్లుతో పాటు సర్పంచులు, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత చంద్రబాబుదే

### -టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్



పెన్షన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఎన్నికల మునుపు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లను పెంపు చేస్తూ ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఇంటి వద్ద అందేలా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణలు పేర్కొన్నారు. మంగళవారం బిసి కాలనీలో ఇంటింటా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భర్త చనిపోతే కొన్ని రోజుల వ్యవధిలోనే భార్యకు పెన్షన్ అందేలా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మందికి అవకాశాన్ని అందచేస్తున్నామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, వనజాక్షి, టిడిపి నాయకులు ఎంకె చౌదరి, రామకృష్ణ, మాబు, చికెన్ శీనా, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మృతి



బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామశర్మ (ఫైల్‌ఫోటో)

గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామశర్మ (61) సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన అనారోగ్యంతో వుండడంతో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఆయన మృతి పట్ల జిల్లా అదనపు జడ్జి శ్రీహరి, సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారి, పలువురు సీనియర్ న్యాయవాదులు సంతాపం తెలియచేశారు. అదేవిధంగా కోర్టు ప్రాంగణంలో ఆయనకు సంతాపసభ నిర్వహించారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి

### -యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికే క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



పోటీలో పాల్గొన్న విద్యార్థులు

గోరంట్ల, డిసెంబర్ 31 పభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్రం అనుబంధ సంస్థ అయిన ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోరంట్ల ఎస్‌పిఎస్ ప్రభుత్వ ఎయిడెడ్ జూనియర్ కళాశాల



విజేతలకు బహుమతులు అందచేస్తున్న నిర్వాహకులు

గ్రౌండ్‌లో యువతకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సూర్యనారాయణ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, కెమిస్ట్రీ లెక్చరర్ రమేష్, హిస్టరీ అధ్యాపకులు రామాంజినేయులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ టి.నరసింహప్ప, యూత్ లీడర్ అంబరిష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథులు మాట్లాడుతూ యువత మానసిక, శారీరక ఆరోగ్యంగా వుండాలంటే క్రీడల ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి వుండాలని పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం అయినప్పటికి క్రీడల్లో మాత్రం చాలా వెనుకబడి వుందని పేర్కొన్నారు. కావునా ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన యువతకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ట్రోఫీ, మెడల్స్, ప్రశంసాపత్రాలను అందచేశారు.

# బిజెపి పట్టణాధ్యక్షునిగా వడ్డే రమేష్

గుంతకల్లు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నియామక పత్రం అందుకుంటున్న వడ్డే రమేష్

భారతీయ జనతాపార్టీ గుంతకల్లు పట్టణాధ్యక్షునిగా రెండవసారి వడ్డే రమేష్ ఎంపికయ్యారు. మంగళవారం పట్టణంలోని ఇల్లూరి లక్ష్మీనారాయణ భవనంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, తిమ్మారెడ్డిల ఆధ్వర్యంలో వడ్డే రమేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడమే కాకుండా ప్రజా సమస్యలను ఎప్పటిప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తూ రమేష్ గుర్తింపు తెచ్చుకున్నారు. తనపై నమ్మకం వుంచి రెండవసారి అవకాశం కల్పించిన, జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఒ

గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

మండలంలోని లచ్చానపల్లి గ్రామంలో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఎక్కువ సమయం పనిచేస్తే వారికి ఆ స్థాయిలోనే కూలి గిట్టుబాటు అవుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో కందుల కొనగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం

### -ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ రూ.7,550తో కొనగోలు

### -మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పి.ఎం.పెన్నేశ్వరి

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టుకున్న కందులను పరిశీలిస్తున్న మార్క్‌ఫెడ్ డీఎం పి.ఎం.పెన్నేశ్వరి

మరో వారం రోజుల్లో జిల్లాలో కందుల కొనగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పి.ఎం. పెన్నేశ్వరి తెలిపారు. మంగళవారం ఆమె పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో రైతులు ఆరబెట్టకున్న కందులను పరిశీలించి వాటి నాణ్యత, తేమ శాతం గూర్చి ఆరా తీసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో డీఎం పి.ఎం.పెన్నేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్ 7,550 రూపాయలతో కందులను కొనగోలు చేస్తామని కందుల కొనగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ ద్వారా అనుమతివ్వడం జరిగిందన్నారు. జిల్లాలో కందులు పండించిన రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా తమ పంటను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఉరవకొండ ఏడీఏ పద్మజ తదితరులు ఉన్నారు.



కందుల నాణ్యత, తేమశాతాన్ని పరిశీలిస్తున్న డీఎం

# దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలి

### -ఎంఎల్‌సి శివరామిరెడ్డి



డిఎస్‌పికి వినతిపత్రం అందచేస్తున్న ఎంఎల్‌సి, తదితరులు

గుంతకల్లు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండలంలోని చింతలాంపల్లి గ్రామంలో వైసిపి కార్యకర్తలపై దాడికి పాల్పడిన తెలుగుదేశం పార్టీ వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌సి శివరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వైసిపి శ్రేణులతో కలిసి ఆయన డిఎస్‌పి శ్రీనివాస్‌కు వినతిపత్రంనఅందచేశారు. తెలుగుదేశం పార్టీ గూండాలు వేటకొడవళ్లతో దాడి చేసి కురుబ మల్లికార్జున, కురుబ కదిరప్ప, కురుబ వన్నూరుస్వామిని తీవ్రంగా గాయపరిచారన్నారు. ప్రస్తుతం వారు అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. దాడులకు పాల్పడడం గతంలో ఎప్పుడూ జరగలేదని ఇలాంటి సాంప్రదాయాలకు తెర లేపిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాయకు లు చిన్నబాబు, మంజునాథ్‌రెడ్డి, సుంకప్ప, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్లు మోహన్, భీమలింగప్ప, లంబనూరు. తదితరులు వున్నారు.

# కౌశల్-2024 రాష్ట్రస్థాయి సైన్సు అన్వేషణ పోటీల్లో ఉరవకొండ విద్యార్థినికు కన్సోలేషన్ అవార్డు, రివార్డు

### -విజయవాడలో అందుకున్న 8వ తరగతి విద్యార్థిని బి.అశ్రిత



విజయవాడలో జరిగిన కార్యక్రమం అవార్డు, రికార్డు అందుకొంటున్న విద్యార్థిని బి.అశ్రిత

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త



విద్యార్థిని బి.అశ్రితతో హెచ్ఎం రాజేశ్వరి, గైడ్ టీచర్ తాటికొండ వెంకట్

ఉరవకొండలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.అశ్రిత అనే విద్యార్థిని కౌశల్-2024 రాష్ట్రస్థాయి సైన్సు ప్రతిభాన్వేషణ పోటీలలో పోస్టర్ ప్రజంటేషన్ అంశంలో కన్సోలేషన్ అవార్డు, రివార్డును అందుకుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, గైడ్ టీచర్ తాటికొండ వెంకట్ మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు విజయవాడ లోని వాస్తు కళా విద్యాలయంలో సోమవారం జరిగాయన్నారు. విద్యార్థిని బి.అశ్రితకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు జ్ఞాపిక, ప్రశంసా ప త్రంతోపాటు 3,000 రూపాయలు నగదును అందజేశారన్నారు. బి.అశ్రిత ఎందుకు పనికిరాని మానవ మలం నేడు అనేక రకాలైన మానవ రుగ్మతలకు ఔషదంగా పనిచేస్తుందని, నేడు బ్లడ్, గోల్డ్ బ్యాంక్, మనీ బ్యాంక్‌లతోపాటు స్టూల్ బ్యాంక్స్ కూడా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్నాయని పోటీల్లో వివరించిందన్నారు. ఆరోగ్యవంతమైన మానవ మలాన్ని సేకరించి ప్రొసెస్ చేసి ఎఫ్ఎంటీ అనే ప్రకియ ద్వారా జీర్ణకోశ కా న్సర్, ఊబకాయం, షుగర్ మొదలైన వ్యాధిగ్రస్థులకు ఎక్కించి వ్యాధులను నయం చేస్తున్నారని, వివిధ రకాల రుగ్మతలకు అతిగా వాడే ఆంటీ బయోటిక్స్ వల్ల ప్రేవులలో జీర్ణశక్తిని కలిగించే ఈ కొలి అనే బ్యాక్టీరియా నశించడం వల్ల మరొక ఆరోగ్యవంతమైన ఇతర మానవ మలాన్ని ప్రొసెస్ చేసి ట్యాబ్లెట్ల రూపంలో తీసుకోవలసి ఉంటుందని తెలియజేసిందన్నారు. ఆరోగ్యవంతమైన మానవ మలాన్ని ఉచితంగా గాని డబ్బు రూపంలోగాని స్టూల్ బ్యాంక్స్‌లో స్వీకరిస్తున్నారని, భారత దేశంలో ఇలాంటి స్టూల్ బ్యాంక్స్ దాదాపు 10కి పైన పుట్టుకొచ్చాయని తెలిపిందన్నారు. మానవ మలంతో ఆరోగ్యం, సంపదలను కూడా సృష్టించవచ్చని నవీన వైద్య రంగంలో వినూత్నమైన ఈ విషయాన్ని తెలియజేస్తూ భవిష్యత్తులో స్టూల్ బ్యాంక్స్ విస్తారంగా పెరగబోతున్నాయని పోస్టర్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థిని బి.అశ్రితను హెచ్ఎం, గైడ్ టీచర్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

### -ఏసీ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలో ఉద్యోగాలకు 20 మంది ఎంపిక

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త



క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని చిన్నముష్టూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 20 మంది విద్యార్థులు తిరుపతిలోని టాడా ఏసీ మ్యానిఫ్యాక్చరింగ్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ అధ్యక్షతన రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరుగగా కళాశాలలో డిప్లొమో ఇన్ ఎలక్ట్రికల్, ఎల క్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్‌కు చెందిన 25 మంది విద్యార్థులు హాజరుకాగా వారికి హెచ్ఆర్ మేనేజర్ పి.దొరబాబు రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేసి వారికి ధృవ పత్రాలను అందజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి శిక్షణ అనంతరం నెలకు 18,000 రూపాయలు జీతంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించబడుతాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీతోపాటు ట్రిపుల్ యియియి విభాగాధిపతి వై.సురేష్‌బాబు, కళాశాల ప్రాంగణ నియామకాధికారి ఎస్.అలిహాఫ్ హుస్సేన్, ఇతర అధ్యాపకులు అభినందించారు. అనంతరం హెచ్ఆర్ మేనేజర్ దొరబాబును ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ సిబ్బంది

09ATP27_09ATP27.qxd 31-12-2024 PM 10:59 Page 1



## నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న అధికారులు

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలను మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు కేక్‌కట్‌చేసి జరుపుకున్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ అయినా, నూతన సంవత్సరం ఆరంభం కావడంతో కేక్‌కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నట్లు వివరించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ నరసింహనాయుడులు కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరే బయపరెడ్డి, నాయకులు ఈడిగ కాశప్ప, బండినాగభూషణ, బండి వీరనారప్ప, చెన్నారెడ్డి. వెంకటరాముడు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీపథకం సిబ్బంది, మండలఅధికారులు,ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## కంది పంటలో పంట కోత ప్రయోగాలు

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కందిలో పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

మండలంలోని మాల్యవంతం గ్రామంలో ప్రధానమంత్రి ఉచిత పసల భీమా యోజన పథకం కింద కందిలో పంట కోత ప్రయోగాలు నిర్వవించారు. మంగళవారం సర్వే నంబర్ 361తీ రైతు రామప్రసాద్ పొలములో 10 10 కొలతలతో కంది పంటలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి పర్యవేక్షణలో విఎస్ఏ లావణ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమా కంపెనీ అధికారి ముంజునాథ్, శ్రీనివాస్, ఏ ఎస్ ఓ డాక్టర్ లక్ష్మీ నరసింహ శర్మ, రైతులు పాల్గొన్నారు. వారం రోజుల తరువాత పంటలో దిగుబడి అంచనా వేస్తామని వ్యవసాయ అధికారి తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



వ్యవసాయ కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, సిపిఐ నాయకులు

మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం 2025 నూతన క్యాలెండర్ను సిపిఐ నాయకులు, అధికారులు ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గం మధు, చేనేత ,చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, మండల వ్యవసాయ శాఖ అధికారి ఓబిరెడ్డి, ఏఎస్ఓ లక్ష్మీ నరసింహ శర్మలు హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రజలందరు 2025 సంవత్సరంలో సంతు సంఘం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సన్న పెద్దన్న, కార్యదర్శి నాగభూషణం, యం.రామాంజనేయులు, వెంకటప్ప, లక్ష్మీనారాయణ, అదేప్ప, పక్కిరప్ప నారాయణ, కత్తే నారాయణస్వామి, నరసింహులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, తాడిమర్రి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, దాసు, చౌడప్ప, ఓబులేష, వసూరప్ప, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల పై అవగాహన సదస్సు

బ్రహ్మసముద్రం.డిసెంబర్ 31. ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న తాసిల్దార్ సుమతి

మండల పరిధి లోని బైర సముద్రం గ్రామము నందు దళి తులకాలనీ యందు బ్రహ్మసముద్రము తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వ హించ జరిగింది. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ సుమతి మాటలాడుతూ దళితులపై గ్రామప్రజలుఏమయినా ఇబ్బం దులకు గురిచేస్తున్నారా..హోటల్ యందు కానీ దేవాలయందు ప్రవేశం కానీ నిషేడిస్తున్నార అని కాలని వాసులని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు కాలని యందు ఇంటి పట్టాలు.త్రాగు నీటి సమస్య.విద్యుత్ సమస్యపై తహసీల్దార్ సుమతికి విన్నవించారు.తహసీల్దార్ స్పందిస్తు సమస్యలను అధికారుల చే పసిషరిష్కా రిస్తానని తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సుమతి.అర్ ఐ నాగిరెడ్డి.వి ఆర్ ఓ నాగరాజు .హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు. ఎఎస్ఐ.తిమ్మరాజు.హెచ్ జి వీరేష్. గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్‌లీగ్‌లో సత్తాచాటిన బ్రహ్మసముద్రం విద్యార్థిని శకుంతల

బ్రాహ్మ సముద్రము.డిసెంబర్ 31 ప్రభాతవార్త



పరుగు పందెంలో గోల్డ్ మెడల్స్ సాధించిన శకుంతల

బ్రహ్మసముద్రం మండలం జడ్పీ జూనియర్ కాలేజ్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న జీ.శకుంతల 30/12/2024 తేదీన జిల్లా స్థాయిలో జరిగిన ఈనాడు స్పోర్ట్స్‌లీగ్‌లో 100 మీటర్స్ ప రుగు పందెంలో ప్రథమ స్థానం లో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ సి చంద్రమౌళి మరియు పిఈటి ఇబ్రహీం తెలియజేయడం జరిగింది. ఈమె త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెస్ పోటీలో పాల్గొనున్నది మెడల్ సాధించిన విద్యార్థి శకుంతలకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం హనుమంతరెడ్డి, వెంకటనారాయణ, విజయలక్ష్మి, తిప్పేస్వామి, రవికుమార్, షేక్షావలి అభినందించారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైఎస్ఆర్‌సిపి ఎంపిపి



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైఎస్ఆర్‌సిపి ఎంపిపి

బెలుగుప్ప, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండల వైఎస్ఆర్‌సిపి ఎంపిపి పెద్దన్న ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం ఆరు నెలలు గడిచిన కాలంలో ఎన్డీయే కూటమి అభివృద్ధి పనులు, సజావుగా సాగుతున్నాయని అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు అధిక సంఖ్యలో నేతలు చేరారని వారు తెలిపారు. అందులో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో అభివృద్ధి పనులు స్వయంగా పర్యవేక్షిస్తూ చేస్తున్నారన్నారు.

## గుడిబండలో సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డబ్ల్యూఎస్ ఎఈఈ హరీష్

గుడిబండ డిసెంబర్ 31 ప్రభాతవార్త:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాధమ్మ ఆధ్వర్యంలో మంగళవారం సర్వస్వభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, తాగునీటి బోరు చెడిపోయిన వెంటనే మరమ్మతులు చేపట్టి నీటిఎద్దడి లేకుండా చూడాలని ప్రజాప్రతినిధులు,అధికారులకు సూచించారు.అలాగే ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అదేవిధంగా రైతు సేవా కేంద్రం అధికారులు రాగి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని,మండలంలో 34 అంగనవాడి కేంద్రాలకు శౌచాలయాలు ప్రభుత్వం మంజూరు చేసిందని వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయని సూచించారు. సర్వసభ్య సమావేశానికి విద్యుత్ శాఖ అధికారులు హాజరు కాకపోవడం పై ప్రజాప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు,ఈఓఆర్డి నాగరాజు నాయక్, భూ రీసర్వే డిప్యూటీ తహశీల్దారు రాంభూపాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, సర్పంచులు కర్ణాకర్ గౌడ్, డియల్ యంజారేగౌడ్,తిప్పేస్వామి,రంగస్వామి, ఎంపీటీసీలు రత్నమ్మ,రామచంద్రప్ప,రాజన్న,పుష్పలత, సుశీల, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, అజయ్,అమరీష్,హరీష్,వివిధ శాఖలకు చెందిన మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనానికి మరమ్మత్తులు చేపట్టండి



వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

గుడిబండ డిసెంబర్ 31 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని మరమ్మతు చేయాలని స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ తో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రాధమ్మ ఎంపీడీవో గంగాధర్,జడ్పిటిసి భూతరాజు లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సాధారణ సభ్య సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని వెంటనే మరమ్మత్తులు చేపట్టి అందుబాటులో కి తేవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ క్రమంలో ఎంపీడీవో గంగాధర్ స్పందిస్తూ పాఠశాల భవనాన్ని పరిశీలించి తగిన మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, గంగాధర్ నరసింహమూర్తి,అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కన్వీనర్‌గా ఆకులేటి భాస్కర్

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

బత్తలపల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా ఆకులేటి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి గారి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తారని, బిజెపి సిద్ధాంతాలను మరింత విస్తరించి ప్రజల మధ్య మమేకం చేస్తారని నమ్మకం ఉంది," అన్నారు. ధర్మవరం పట్టణానికి, గ్రామాలకు నూతన అధ్యక్షులు మంచి సేవలు అందించాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, కావిటి మల్లికార్జున, నెట్టెం రామకృష్ణ, తాతయ్య, ఉజ్జినప్ప, ముసుగు రామచంద్ర, బూత్ కమిటీ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న దేశం నాయకులు.

రొద్దం డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రొద్దంలో జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యకర్తలకు రాష్ట్ర ప్రజలకు సభ్యత్వ నమోదు వల్ల ఐదు లక్షల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు కేవలం 100 రూపాయలకే ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించిన చంద్రబాబు నాయుడు కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు సిద్దన్న తిరుపాల్ నాయుడు ఉమాశంకర్ పెద్ద చిక్కల్ రెడ్డి రామకృష్ణ నరసింహులు కనుమప్ప టైలర్ కృష్ణ రషీద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

-ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాస నసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆవిష్కరించారు. మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోని తన స్వగృహంవద్ద ఆయన తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. తమపై కొనసాగుతున్న యాప్‌ల భారాన్ని తగ్గించాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు మంత్రిను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కె.రామలింగప్ప, జిల్లా అధ్యక్షులు వి.జైపాల్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి అన్నం గోపాల్, అదనపు ప్రధాన కార్యదర్శి కె.దావుద్, జిల్లా కార్యదర్శులు మృత్యుంజయ, రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులు ఆదినారాయణసావమి, అనంతపురం నగర టీఎన్ఎస్ అధ్యక్షులు సరిపుటి నాగభూషణం నాయుడు, ఉరవకొండ మండల బాధ్యులు శ్రీనివాసులు, రవీంద్రనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి అసైన్డ్‌మెంట్ భూమి కేటాయింపు తగునా



తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న దేశం నాయకులు

తాడిమర్రి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

తాడిమర్రి తూర్పు చెరువు సమీపంలో ప్రభుత్వ భూమిగా ఉన్న 321 సర్వే నెంబర్‌లోగల 2.30 ఎకరాల భూమిని రెవెన్యూ ఉద్యోగికి రెవెన్యూ అధికారులు కేటాయించడం సబబేనా అని టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష పేర్కొన్నారు. బుధవారం తాడిమర్రి మండల తహశీల్దారు భాస్కర్‌రెడ్డిని కలిసి ఆయన భూమిని రద్దు చేయాలంటూ వినతిపత్రం అందించారు. ప్రభుత్వ భూమిని ఒక రెవెన్యూ అధికారికి ఇవ్వడం సరైంది కాదని ఈ భూమిలో నిరుపేదలకు ఇళ్లు లేనివారికి కేటాయిస్తే అనేక కుటుంబాలు బాగుపడుతాయన్నారు. తాడిమర్రి మెయిన్‌బజారులో రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి ప్రస్తుతం మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించినందున ఈ పట్టా భూమిని రద్దు చేసి గృహ వసతి కల్పించాలని ఆయన కోరారు. అలాగే ఈ రెవెన్యూ ఉద్యోగి కాటమయ్య భార పేరు ఈశ్వరమ్మ పేరుమీద డీ పట్టా పొందారని, ఈ భూమిలో విద్యుత్ కనెక్షన్లు, బోరు వేయడానికి అనుమతి ఇవ్వరాదని తహశీల్దారుకు ఇచ్చిన అర్జీలో పేర్కొన్నారు. ప్రజల అవసరాల నిమిత్తం ఈ భూమిని కేటాయిస్తే బాగుంటుందన్నారు. కాటమయ్య భార్య ఈశ్వరమ్మ పేరుమీద ఒంటరి మహిళగా పెన్షన్ పొందుతున్నారని, ఒక రెవెన్యూ ఉద్యోగి భార్యకు పెన్షన్ ఇవ్వవచ్చునా అని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. రిటైర్డ్ ప్రభుత్వ గ్రామ రెవెన్యూ సహాయకుడిగా పాల కాటమయ్యకు భార్య, ఇద్దరు మొగపిల్లలు, ఒక కూతురు ఉండగా ఆమె పేరిట ఒంటరి మహిళ పెన్షన్ పొందుతోందన్నారు. ఈ పెన్షన్ అనంతపురం రూరల్ ఏరియాలో కొత్తగా నిర్మించిన ఇంటికి మార్పించుకున్నాడని, ఇది వరకు తాడిమర్రిలోనే తీసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటన్నింటిపై విచారణ జరపాలని దేశం నాయకులు ముంటిమడుగు హర్ష, మురళీగౌడ్, భాస్కర్‌గౌడ్, పక్కీరారెడ్డి, రంగయ్య తదితరులు ఉన్నారు.

## షెడ్యూల్డ్ కులాల సర్వే గడువు పొడిగింపు

ధర్మవరం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

షెడ్యూల్డ్ కులాల కుల సర్వేను ఆడిట్ చేయుటకు డిసెంబర్ 20 నుంచి 31 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గడువు విధించడం విధితమే. అయినప్పటికీ అనేక కుల సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 31 నుంచి జనవరి 7వ తేది వరకు గడువు పొడిగించిందని ఇది వరకు అప్లై చేసుకున్న ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించబడునని స్వీకరించిన అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో వారి డేటాను జనవరి 11వ తేది వరకు పొందుపరచుకునే అవకాశం ఉందని అట్టి పొందుపరుచుకున్న కుల సర్వే డేటాను గ్రామ వార్డు సెక్రెటేరియట్లలో జనవరి 17 తారీకు లోపు ఆ డేటాను పొందవచ్చని జిల్లా షెడ్యూల్ కుల సంక్షేమ సాధికారత అధికారి శివ రంగ ప్రసాద్ తెలిపారు.

## తాడిమర్రి మాజీ సర్పంచుకు మండల బిజెపి అధ్యక్ష పదవి



నియామక పత్రాన్ని తీసుకుంటున్న మండల బిజెపి అధ్యక్షులు

తాడిమర్రి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

తాడిమర్రి మండల బిజెపి అధ్యక్షునిగా కురుబ రాముని నియమించినట్లు మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం హై స్కూల్ సమీపంలో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ పిఏ హరీష్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశాన్ని నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా మండల అధ్యక్ష పదవిని దేవర రాముని ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. గతంలో తాడిమర్రి సర్పంచుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని, ఇప్పుడు మండల బిజెపి అధ్యక్షునిగా పార్టీని ముందుకు నడిపిస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన కార్యకర్తలకు హామీ ఇచ్చారు. పలువురు కార్యకర్తలు అధ్యక్షునికి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ కాటమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, ధర్మవరం పట్టణం అధ్యక్షులు జింకా చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

-నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నూతన సంవత్సరం 2025లో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ వై.శివరామిరెడ్డి ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి సంవృద్ధిగా పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని, రైతులు పండించిన పంటలకు మంచి గిట్టుబాటు ధర వచ్చి ఆర్థికంగా కలిసి రావాలన్నారు. నూతన సంవత్సరంలో కూడా సంక్షేమ ఫలాలు అందరికీ చేరి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆకాంక్షించారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం

-హాస్టల్ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసిన నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త



విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహం లో ఫెడరేషన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి మండల అధ్యక్ష, కార్యదర్శులు నందు, హరూన్ రషీద్ విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో కేరళ రాజధాని తిరువనంతపురంలో ఏర్పటైన ఎస్ఎఫ్ఐ 54 వసంతాలు పూర్తి చేసుకొని 55వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. 55 సంవత్సరాల ప్రస్థానంలో విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహించి విద్యార్థుల గుండెల్లో చెరుగని ముద్ర వేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు

-2024కు వీడ్కోలు, 2025కు ఘన స్వాగతం

-కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు చెప్పుకున్న ప్రజలు

-అర్ధరాత్రి తరువాత పట్టణంలో సంబరాలు

ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

2025 నూతన సంవత్సర ఆరంభ వేడుకలు మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత అంబరాన్నంటాయి. బుధవారం తెల్లవారుజాము వరకు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని స్థానిక బస్టాండ్, క్లాక్‌టవర్ సర్కిల్, బైపాస్, ప్రధాన కూడళ్లతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వేడుకలు కొనసాగాయి. మంగళవారం సాయంత్రం నుండే నూతన సంవత్సరానికి వెల్‌కమ్ చెప్పడానికి ప్రజలు, ప్రధానంగా యువత వీధుల్లో యువత ద్విచక్రవాహనాల్లో కేరింతలు కొట్టారు. సరిగ్గా రాత్రి 12 గంటలు దాటగానే క్లాక్ టవర్ తదితర ప్రదేశాల్లో కేక్‌లు కట్‌చేసి, మిఠాయిలు పంచిపెట్టి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మొబైల్ ఫోన్‌ల ద్వారా ఎస్ఎంఎస్‌లు, ఎంఎంఎస్‌లు, ఫేక్‌బుక్, వాట్సాప్, ఎక్స్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలను బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు తెలుపుకున్నారు. కాగా అర్ధరాత్రి తరువాత మొబైల్ నెట్‌వర్క్‌లన్నీ కొంత బిజీ కావడంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా నూతన సంవత్సర వేడుకల్లో ఎక్కడా అపశృతులు చోటు చేసుకోకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో ప్రధాన కూడళ్లలో గస్తి నిర్వహించారు.

## ప్రజల మన్ననలు పొందినప్పుడే ఉద్యోగికి సంతృప్తి

బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుడిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజలకు మెరుగైన సేవలు అందించి, వారి మన్ననలు పొందినప్పుడే ఉద్యోగికి సంతృప్తి ఉంటుందని ట్రాన్స్కో ఏఈ శివయ్య.. ఏడీఈ నరసింహారెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎల్ఎం కప్పల నారాయణస్వామి పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎఈ శివయ్యతో పాటు ఏడీఈ నరసింహారెడ్డి, 1104 యూనియన్ నాయకులు జీటీ శ్రీనివాసులు, రవీంద్రరెడ్డి. అక్రమ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్కోలో విధులు అంటే కత్తి మీద సాములాంటిదన్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయన్నారు. బత్తలపల్లిలో ఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న నారాయణస్వామి ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించారని కొనయాడారు. ఆత్యవసర సమయాల్లో సైతం ప్రజలకు సేవలు అందించారన్నారు. కార్యాలయ సిబ్బంది పలువురు మాట్లాడారు. అనంతరం నారాయణస్వామిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల్యవంతం మాజీ సర్పంచు కప్పల హేమలత, పలువురు గ్రామ పెద్దలు. ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరునామా లేని బజాజ్ ప్లాటినా ద్విచక్ర వాహనం వేలం

- అభ్యంతరాలు ఉంటే ధర్మవరం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలి

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌స్పెక్టర్ చంద్రమణి

ధర్మవరం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన బజాజ్ ప్లాటినా ద్విచక్ర వాహనం (ఏపి04 ఏడి-1779) నెంబర్ గల ద్విచక్ర వాహనం యజమాని చెరుకుమూడి బ్రహ్మం తండ్రి పేరు సివి నారాయణ, తాళ్లపల్లి పోస్ట్, మునలిరెడ్డి పల్లి గ్రామం, కడప జిల్లా పిన్‌కోడ్ 516001కు షోకాజ్ నోటీస్ పంపగా అడ్రస్ నాట్ ఫౌండ్ అని వచ్చిందని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్‌పెక్టర్ చంద్రమణి తెలిపారు. దీంతో ఈ వాహనాన్ని వేలం వేయాలని నిర్ణయించామని అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లోపు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ధర్మవరం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఆమె సూచించారు.

